నవతెలంగాణ

1

మహబూబ్‌నగర్

ఆదివారం | డిసెంబర్ 15, 2024 | www.navatelangana.com

వృద్ధురాలిపై దాడి,నగదు,ఆభరణాలు చోరీ.

నవతెలంగాణ నవాబ్ పేట..



మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి నాయిని రాజెందర్ రెడ్డి తన వ్యవసాయ పొలానికి వెళ్లిన సమయంలో ఆయన ఇంట్లో పట్టపగలే దొంగలు పడ్డారు.ఇంట్లో వృద్ధురాలు ఒంటరిగా ఉన్న సమయాన్ని గమనించిన ఇద్దరు దొంగలు వృద్దురాలిపై దాడిచేసి బీరువాలో ఉన్న 85వేల నగదు, వృద్ధురాలు మెడలో ఉన్న ఆభరణాలు దొంగిలించారు అని రాజెందర్ రెడ్డి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై బాదితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను పట్టుకునేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

కొత్త మెనూ ఆవిష్కరణ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెనూడే సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల ప్రిని జిల్లా ఎస్పీ డి జానకి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పెంచిన కొత్త మెనూ చాటును ఆమె ఆవిష్కరించారు. ఇకనుండి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని క్రమశిక్షణతో విద్యార్థులు చదువు ుకోవాలని అక్కడ విద్యార్థులకు అధ్యాపక బృందానికి సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేఖ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేయాలి

- జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అవేజ్ అహ్మద్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

యువజన కాంగ్రెస్ విభాగాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ అవేజ్ అహ్మద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం యువజన కాంగ్రెస్ విభాగానికి నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్‌లో యువజన విభాగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. త్వరలో జరిగే మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ, జెడ్పీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ విభాగం చురుగ్గా పనిచేయాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందని అన్నారు. సమావేశంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శివంత్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శులు లక్ష్మికాంత్, ఇంతియాజ్, సంజీవ్, లక్ష్మణ్ నాయక్, సలావుద్దీన్, సురేష్, ఆయా అసెంబ్లీ అధ్యక్షులు ఎండి. సల్మాన్ (మహబూబ్నగర్), శ్రీకాంత్ రెడ్డి (జడ్చర్ల), లక్ష్మికాంత్ రెడ్డి (దేవరకద్ర), వేణుగౌడ్ (మక్తల్)తోపాటు అసెంబ్లీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాం, 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసాం.దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉంది.చదువుతో పాటు స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయి.అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందిం చేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసింది.టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారు స్తుంది. రాష్ట్రంలోని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం 667.25 కోట్లను ఖర్చు చేసిందివసతి గృహాల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు సీనియర్ ఐఏఎస్ ఆకునూరి మురళి అధ్యక్షతన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ ను ఏర్పాటు చేసింది.ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సంగీత, డీటీ ఎలక్షన్ దేవరకద్ర నయాబ్ తహసీల్దార్, ఫిషరీస్ ఏడి రాధా రోహిణి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అనిత రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ కమిటీ ల సర్వే

నవతెలంగాణ- జడ్చర్ల

ఇందిరమ్మ ఇండ్ల ను నిర్మించడానికి ఇచ్చిన జీవో ప్రకారం 3 వ వార్డ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సర్వే లో పాల్గొని ఏ ఒక్క నిరుపేదలకు అన్యాయం జరగకుండా చూసి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు వచ్చేలా సర్వే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో వార్డ్ ఆఫీసర్ కృష్ణయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు .అనంతకిషన్, వెంకటరమణ, మహిళసంగం సభ్యురాలు మణెమ్మ, తయ్యూబ్,ఆలూరి జాంగీర్ పాల్గొన్నారు

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ రాజాపూర్



రాజాపూర్ మండలంలో కుచ్చర్కల్ గ్రామపంచాయితీలో బాంద్ర లక్ష్మయ్య(60) అనారోగ్యంతో మరణించారు.మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు.అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన గౌరవ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ గౌడ్, చెన్నయ్య, హరికృష్ణ, రాఘవేందర్, రజనీకాంత్, రవి, నాగేష్, గ్రామస్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో కేజీబీవీ ఉపాధ్యాయులు

నవతెలంగాణ రాజాపూర్

రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న కేజీబీవీ ఉపాధ్యాయుల సమ్మెలో భాగంగా విద్యార్థులకు సరైన విద్య అదడం లేదని తెలిపారు.శనివారం పాఠశాలలకు సెలవులు కావడం వేరే పాఠశాల ఉపాధ్యాయులు అందుబాటులో లేకపోడంతో శనివారం రాజాపూర్ మండల ఎంఇఓ సుధాకర్ స్వయంగా పదవ తరగతి విద్యార్థులకు గణితం బోధించారు.పదవతరగతి విద్యార్థులకు బోర్డ్ పరీక్షలు ఉంటాయి కావున వాళ్ళు ఇబ్బందులు పడకుండా వారి సిలబస్ పూర్తి స్థాయిలో పూర్తి చెయ్యాలని ఎంఇఓ సుధాకర్ విద్యార్థులకు గణిత లెక్కలు చెప్పారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎంపీడీవో

నవతెలంగాణ- నవాబ్ పేట.

మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామంలో ఉన్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు అధికారులు వసతి గృహాల సందర్శన కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో జయరాం నాయక్, తహశీల్దార్ శ్రీనివాసులు శనివారం సందర్శించి విద్యార్థునులు,వారి తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వార్డెన్,వంట నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ విద్యార్థునుల తల్లిదండ్రులు విద్యార్థునులు ఉన్నారు.

బాలానగర్ : హాస్టల్ విద్యార్థులకు మెరుగైన భోజనం అందిస్తున్నారా ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం బాలానగర్ మండల పరిధిలోని బాలికల గురుకుల పాఠశాల. గిరిజన గురుకుల పాఠశాల ఆస్టళ్లను ఐపీఎస్ అధికారులు తనిఖీ చేశారు. బాలికల గురుకుల పాఠశాలను ఐపీఎస్ అధికారి కాజల్ పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన తనిఖీ చేయడం జరిగిందిపలువురు అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట గురుకులాల్లో సమూల మార్పులు : బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్రంలోని గురు కులాల్లో సమూల మార్పులు తీసుకు వచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ తిరుమల హిల్స్ మన దే సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం అని తెలిపారు. మెరుగైన పౌష్టికాహారం కోసం డైట్ చార్జీలు , , వ్యక్తిగత పరిశుభ్రత కోసం కాస్మెటిక్ ఛార్జీలను ప్రభుత్వం పెంచిందన్నారు.పెంచిన చార్జీల ప్రకారం మెనూలో మార్పులు చేపట్టాం,తద్వారా 7,65,705 మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగింది. కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు

పెట్టుబడిదారీ కబంద హస్తాల్లో

మోడీ ప్రభుత్వం

- కుల మతాల విశ్వాసం పెంపుదల కోసమే సనాతన ధర్మం
- సామాజిక ఉద్యమాల వైపు దృష్టి సరించాలి : సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు



పాలకులు విద్య వైద్యం ఉచితంగా అందించాలి

ఎమ్మెల్సీ ప్రజా కవి గోరటి వెంకన్న



విద్య వైద్యం కోసం సామాన్య ప్రజలు తమ కష్టార్జితం అంత ఖర్చు పెడుతున్నారని అందుకే పాలకులు ఆ రెండు రంగాలను ప్రభుత్వమే ఉచితంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ ప్రజా గాయకుడు గోరేటి వెంకన్న అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం ద్వారానే నేను దిక్కర స్వరానికి అలవాటు పడ్డానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఇటీవల శ్రీలంక నేపాల్-లో కమ్యూనిస్టు ప్రభుత్వాలు రావడం శుభ సూచకం అన్నారు.

రుణ విమోచన చట్టం అమలు చేయాలి

సీపీఐ(ఎం)మహాసభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్, జాన్‌వెస్లీ

నవతెలంగాణ అచ్చంపేట



దేశవ్యాప్తంగా రైతులు కష్టపడి పండించిన పంటలు మద్దతు ధర అమలు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, అదేవిధంగా రైతు ఆత్మహత్యల నివారణ కోసం రుణ విమోచన చట్టం అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్ ,జాన్‌వెస్లీప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట మద్దతు ధర కోసం దేశవ్యాప్తంగా 5 రైతు సంఘాలు పోరాటాలు చేస్తున్నాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర కేంద్ర మంత్రులు ఉన్నారు. వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని మండిపడ్డారు.

నవతెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పెట్టుబడిదారీ కబంద హస్తాల్లో ఇరుక్కపోయిన మోడీ లాంటి నాయకులను శంకర మాన్యాలకు తరలిపోవడం ఖాయం. కులమత విశ్వాసాలను పెంచి పోషించి మరింత కాలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికే సనాతన ధర్మాన్ని ప్రచారం చేస్తున్నారని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా సీపీఐ(ఎం) మహాసభలు నల్లమల ప్రాంతమైన అటవీ ప్రాంతంలో అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ నుండి పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.కష్టజీవుల కోసం రావలసిన హక్కుల కోసం కార్మికులు కర్షకులు నిరుద్యోగుల హక్కుల కోసం పోరాడే ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర సభ్యులు జాన్ వెస్లీ ,సాగర్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ ,వెంకట్ రాములు, జిల్లా కార్యదర్శి పర్వతాలు ,కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, దేశా నాయక్ ,గీత, ఆంజనేయులు, రాష్ట్ర నాయకులు ధర్మానాయక్,జిల్లా నాయకులు శంకర్ నాయక్,నాగరాజు శివకుమార్ ఉన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవాలి

- ప్రముఖ విశ్లేషకులు మిరియం వెంకటేశ్వర్లు
- అట్టహాసంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా 6 వ మహాసభలు



నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాజ్యాంగ స్ఫూర్తితో భారత దేశంలో ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకొని సమానమైన విద్యా అవకాశాలు ఉండేటట్లుగా పేదలు ధనికులు ఒకే పాఠశాల చదువుకునేటట్లుగా కామన్ స్కూల్ విద్యా విధానం రావాలని ప్రముఖ సామాజిక విశ్లేషకులు మిరియం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) మహబూబ్‌నగర్ జిల్లా 6వ మహాసభలు జడ్చర్ల పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం ఘనంగా ప్రారంభమైనాయి. ఈ మహాసభల ప్రారంభ సూచకంగాసీనియర్ నాయకులు సాయన్న గారు అఖిలభారత సంఘమైన జెండాను ఆవిష్కరించగా, మరో సీనియర్ నాయకులు పి.కృష్ణయ్య ,టీఎస్ యూటీఎఫ్ ఉద్యమ పతాకాన్ని ఎగరవేశారు. ఈ మహాసభలకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్ అధ్యక్షత వహించగా, "75 ఏళ్ల భారత రాజ్యాంగం - విద్య - ఎదుర్కొంటున్న సవాళ్లు"





అనే అంశంపై విద్యా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యవక్త గా హాజరైన ప్రముఖ సామాజిక విశ్లేషకులు మిరియం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం లో ఉన్న లౌకిక, ప్రజాస్వామ్య, సామ్యవాద,సర్వసత్తాక గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులుగా మీ అందరిపై ఉందని, భారత దేశాన్ని భిన్నత్వంలో ఏకత్వం కలిగిన రాజ్యాంగ మనమంతా నిలబెట్టాలని, ప్రజలందరి మధ్య సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని కోరారు. అతిథులుగా జిల్లా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, స్థానిక రాజకీయ నాయకులు బాద్మీ శివకుమార్ సందేశమిచ్చారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేడు ఇంత ఘనంగా నిర్వహిస్తున్నటు వంటి జిల్లా మహాసభలు ఈ జిల్లా విద్యారంగం లో సమూలమైన మార్పుకు సూచికగా మారాలని నేడు విద్యా రంగం మార్కెట్లో సరుకుగా మారిపోయిందన్నారు. విద్యారంగ ప్రైవేటీకరణకు, విద్యా కషాయీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలకు యుటిఎఫ్ కార్యకర్తలు సిద్ధం కావాలని, విద్యా వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండడానికి పోరాటం చేయాలని కోరారు. అదేవిధంగా ఈ సమాజంలో ఉన్నటువంటి ప్రజలను చైతన్యం చేయాల్సినటు వంటి బాధ్యతను సామాజిక స్పృహలిగిన సంఘంగా బాధ్యత వహించాల్సి ఉందని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు కిష్టయ్య , టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ నరసింహులు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉమాదేవి ,జిల్లా కార్యదర్శులు మన్యం, అజయ్ సుదర్శన్ హేమంత్ జిల్లా కోశాధికారి భాస్కర్ ఆడిట్ కమిటీ కన్వీనర్ శివరాజ్, జిల్లా కార్యదర్శి కనకమ్మ , కృష్ణయ్య, అజయ్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

మంచి విద్య తోటే పిల్లల భవిష్యతు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- పెంచిన డైట్ చార్జీలు,కామన్ మెనూ ప్రారంభం



నవతెలంగాణ మహబూబ్ నగర్

మంచి విద్య తోటే పిల్లల భవిష్యత్తు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ , కళాశాల లో శనివారం నూతన డైట్ మెనూ ను ఆయన ప్రారంభించారు. రెవిన్యూ పోలీస్ ఇతర శాఖలో ఉన్నత అధికారులు సంక్షేమ ఆస్తులు గురుకులాలు ఉన్న ప్రతిచోట మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల రామ్ రెడ్డి గూడెం దగ్గర జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఒకే రకమైన మెనూ ఉండేదని, కానీ గౌరవ రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి గా అయిన తరువాత 40శాతం అధికంగా డైట్ చార్జీలు పెంచడం జరిగిందని ఆయన తెలిపారు. గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ ను నిర్లక్ష్యం చేశారని ఆయన మండిపడ్డారు. ప్రధానంగా పిల్లల భవిష్యత్తు కోసం ఏఏ కార్యక్రమాలు చేయాలో నిర్ణయించుకొని, ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, మండల అధికారులు సైతం ఈరోజు శ్రమిస్తు న్నారని ఆయన చెప్పారు. పిల్లల భవిష్యత్తు కోసం మన జిల్లా లోనే ఇంజ నీరింగ్, మెడికల్, వెటర్నరీ, లా కళాశాల లు పెంచడం జరిగిందని, తల్లి దండ్రుల మీద భారం పడకుండా మా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, రాజకీయాలకు అతీతంగా ప్రతి పాఠశాలలో కళాశాలలో అభివృద్ధి చేస్తున్నామని ఆయన ఉద్ఘాటించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వాణిశ్రీ, మహబూబ్ నగర్ గ్రామీణ తహసీల్దార్ సుందర్ రాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, , రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్, సిఐ అప్పయ్య, కౌన్సిలర్ ఖాజా పాషా, శ్రీనివాస్ యాదవ్ విద్యార్థులు, తల్లితండ్రులు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

లౌకికం విదేశీ భావన కాదు మన జీవన విధానం

- ప్రముఖ రచయిత కల్లూరి భాస్కరం

నవ తెలంగాణ మహబూబ్ నగర్



దేశంలో అన్ని మతాలు వర్గాలు జాతులకు సమాన స్వేచ్ఛనిచ్చే లౌకికతత్వం విదేశాల దిగుమతి చేసుకున్నారనే భావన సరైంది కాదని మనమందరం రోజువారి పనులలో జీవన విధానంతో ముడివడిన అంశమని ప్రముఖ రచయిత కల్లూరి భాస్కరం సమూహ రాష్ట్ర తొలి మహాసభలో కీలక ఉపన్యాసం చేశారు.శనివారం జిల్లా కేంద్రంలోని గ్రౌండ్ ఫంక్షన్ హాల్ లో గుడిపల్లి నిరంజన్ నరేష్ కుమార్ అధ్యక్షతన సమూహ తొలి రాష్ట్ర మహాసభ జరిగింది. కల్లూరి భాస్కర్ లౌకిక ప్రజాస్వామిక జీవన సంస్కృతి సాహిత్యం అంశంపై కీలక ఉపన్యాసం చేస్తూ భారతదేశ రూపాంతరం ప్రపంచ వ్యాప్తంగా మతాల పుట్టుక రాజకీయ పార్టీలు వారి స్వార్థం కోసం మతాన్ని ఉపయోగించుకునే విధానంపై ప్రస్తావించారు. భారతదేశ 50 ఏళ్ల లౌకిక ప్రజాస్వామిక జీవన సంస్కృతి గత 10 ఏళ్లలో ప్రమాదకర లౌకిక ప్రజా స్వామ్య సంస్కృతిని ఎదుర్కొంటుందని తెలిపారు. మారుతున్న మన జీవన విధానంలో సాహిత్యాన్ని సామాన్య ప్రజల వద్దకు చేర్చి జరుగుతున్న నష్టాన్ని వివరించడంలో కవులు విఫలమయ్యారు. అనే భావన బలంగా వినిపిస్తుందన్నారు.ఈ దేశంలో గురజాడ సాహిత్యం మొదలుకొని విప్లవ సాహిత్యం శ్రీ వాదం దళితవాదం చూసిందని తెలిపారు. అనంతరం బహుళ అస్తిత్వాలు సాంస్కృతిక జాతీయ వాదం సవాలు అంశంపై ప్రొఫెసర్ సి కాసిం, లౌకిక ప్రజాస్వామిక జీవన సాంస్కృతి పాలమూరు సమాజం సాహిత్యం అంశంపై సతీష్ బైరెడ్డి. కవి సభ నిర్వహణ సమన్వయం సింగిరెడ్డి నారాయణరెడ్డి ఉపన్యాసించారు.రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కవులు ఈ మహాసభలో తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర నాయకత్వం జిల్లాలో మాసభ కోసం ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘం నాయకులు ఎం రాఘవాచారి, వల్లభాపురం జనార్దన్ ,ఎస్ జగపతిరావు, కె లక్ష్మణ్ గౌడ్, వామన్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఎద్దగుట్ట పై గాయత్రి యజ్ఞం



నవతెలంగాణ జడ్చర్ల

పెద్దగుట్ట పై శ్రీ లక్ష్మీ సూక్త సహిత గాయత్రి యజ్ఞము రంగనాయకస్వామి దేవాలయ అధ్యక్షులు కాల్వ రాధిక రామిరెడ్డి ఆధ్వర్యంలో పెద్దగుట్ట పై శ్రీ లక్ష్మీ సూక్త సహిత గాయత్రి యజ్ఞము నిర్వహించారు. కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత,వార్డు కౌన్సిలర్ సుంక సారి రమేష్ హిందూ బంధువులు పాల్గొన్నారు.

నేడు ప్రారంభం కానున్న వ్యవసాయ శాఖ కార్యాలయం.

నవతెలంగాణ బాలానగర్.

బాలానగర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ సముదాయ భవనం నేడు ప్రారంభం కానుంది. గత పది సంవత్సరాల నుండి అర్ధాంతంగా నిలిచిపోయిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆదివారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రారంభించనున్నట్లు మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ బ్యాంకు సముదాయం మీటింగ్ హాల్ ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

గ్రూప్ -2 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు

- జిల్లా ఎస్పీ జానకి

నవ తెలంగాణ
మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ పట్టణం లో 54 పరీక్ష కేంద్రాల్లో 20,584 మంది అభ్యర్థులు డిసెంబర్ 15 నుండి 16 వరకు జరిగే గ్రూప్-2 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం అమలులో వుంటుందని ఎస్పి ఓ ప్రకటనలో తెలిపారు. గ్రూప్-2 పరీక్షల సందర్భంగా డిసెంబర్ 15 ఉదయం 6:00 గంటల నుంచి డిసెంబర్ 16 సాయంత్రం 6:00 వరకు అంక్షలు అమలులో ఉంటాయని. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

చదువు ద్వారానే సమాజంలో మార్పు :తహసీల్దార్

నవ తెలంగాణ మిడ్జిల్



చదువు ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని ,చదువుకుంటే భవిష్యత్తులో ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరు కుంటా రని తహసీల్దార్ రాజు, ఎంపీడీవో గీతాంజలి, అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రం లోని బాలికల వసతి గృహంలో, మండలంలోని వస్పుల గ్రామంలో వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల మెనూ, కాస్మొటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచడంతో ఆయా వసతి గృహాల్లో మండల అధికారులు పాల్గొని మాట్లాడారు, మిడ్జిల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా ఎంతో కృషి చేస్తున్నారని గత పాలకులు నిర్లక్ష్యంతో వసతి గృహాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిడ్జిల్ జెడ్పిటిసిగా ఉన్నప్పుడు వస్పుల సంఘ సక్షేమ వసతి గృహంలో విద్యార్థులతో కలిసి సంపత్తి భోజనం చేశారని తెలిపారు . అనంతరం మండల నాయకులు మండల శాఖ అధికారులు ఆయా వసతి గృహాల్లో విద్యార్థులతో కలిసి సంభక్తి భోజనం చేశారు.కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి,మండల విద్యాధికారి సుధాకర్, ఉపాధ్యాయులు కోటయ్య, వార్డెన్ బాబురావు, సుశీల, జూనియర్ అసిస్టెంట్ శ్రావణ, పంచా యతీ కార్యదర్శులు , సాయన్న,విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు, శేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు: ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ-వనపర్తి రూరల్



నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల మధ్యనే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా తయారు చేస్తామన్నారు. గ్రామాలలోని నాయకులు కార్యకర్తలు అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయచందర్, కౌన్సిలర్లు, దిశా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాలుడి వైద్య ఖర్చుల కోసం సాయం

నవతెలంగాణ-వీపనగండ్ల



వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ఏడు సంవత్సరాల బాలుడు లోక్‌చంద్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక ఎస్సై రాణి ద్వారా విషయం తెలుసుకున్న వూయ్‌షెల్‌ వర్ ట్రస్ట్ కార్యదర్శి, ఎస్పీ రావుల గిరిధర్ సతీమణి అపర్ణ వైద్య ఖర్చుల కోసం రూ.25వేల ఆర్థికసాయం అందజేశారు. శనివారం ఎస్పీ కార్యలయంలో బాలుడి తల్లి అన్నపూర్ణకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకునేందుకు ట్రస్టు ద్వా రా ప్రతి నెల రూ.25 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు వీపనగండ్ల ఎస్సై రాణి, ఎస్పీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ -2 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

- ఎస్పీ రావుల గిరిధర్



ఏఎస్సైకి స్టార్ పెడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

నవతెలంగాణ-వనపర్తి రూరల్

గ్రూప్ -2 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ రావుల గిరిధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆది, సోమవారాల్లో టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో జరగనున్న గ్రూప్-2 పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ 2023 అమలులో ఉంటుందన్నారు. గ్రూప్ 2 పరీక్ష కోసం జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 31 పరీక్ష కేంద్రాల వద్ద ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. 31 పరీక్ష కేంద్రాల వద్ద 200 మంది పోలీసు అధికారులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో గుంపులుగా ఉండరాదని, ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డీజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలకు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో, ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్, స్టేషనరీ దుకాణాలు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు, వివిధ వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరిసరా ప్రాంతాల్లో పోలీసు పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు పేర్కొన్నారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఏఎస్సైని అభినందించిన ఎస్పీ

జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి ఏఎస్సైగా పదోన్నతి పొందాడు. శనివారం ఎస్పీ రావుల గిరిధర్ శ్రీనివాస్‌రెడ్డికి ఒక స్టార్ అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతి ద్వారా బాధ్యత మరింత పెరుగుతుందన్నారు. ప్రజలకు సమర్థవంతంగా సేవలందించడం ద్వారా పోలీస్ శాఖ గౌరవం పెరుగుతుందని, పోలీస్ శాఖ గౌరవం పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీసీఆర్ డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, సీఐ కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల సందర్శన

నవతెలంగాణ- వీపనగండ్ల



కూరగాయలను పరిశీలిస్తున్న తాసీల్దార్ వరలక్ష్మి, నాయకులు

కొత్తకోట మండలం అమడబాకుల వద్ద ఉన్న వీపనగండ్ల మండలానికి చెందిన గురుకుల పాఠశాలను శనివారం తాసిల్దార్ వరలక్ష్మి, సీడీసీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాల వంట గది, కూరగాయలు, నిత్యవసర సరుకులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఖాదర్‌ఖాన్ జూనియర్ ప్రిన్సిపల్ నరేందర్‌గౌడ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను

సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి
- కొత్త డైట్ మెనూ చార్ట్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వనపర్తి రూరల్



కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న ఎన్‌సీసీ విద్యార్థిని

రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం మర్రికుంటలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన హాజరై కొత్త కామన్ డైట్ మెనూ చార్ట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం కొత్త



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ సురభి

డైట్ మెనూ ప్రారంభించిందన్నారు. కొత్త మెనూ ద్వారా ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు, 25 శాతం కాస్మెటిక్ చార్జీలు పెంచిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో రెసిడెన్షియల్, స్కూల్ కాలేజ్ అనే కాన్సెప్ట్ లేదని కేవలం మన రాష్ట్రంలోనే ఉందన్నారు. కావున విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని, సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. త్వరలో జరుగనున్న ఇంటర్ బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులను హైదరాబాద్‌లోని ఐఐటీ లేదా ఉస్మానియా యూనివర్సిటీ సందర్శనకు తీసుకువెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని విద్యార్థులు వాటిని సాధించాలని ఆయన సూచించారు. విద్యార్థులు ఆటలు ఆడిన తర్వాత పరిశుభ్రత పాటించాలని, తినేముందు చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని, తల్లిదండ్రులతో బయట నుంచి ఎలాంటి ఆహార పదార్థాలు తెప్పించుకోవద్దని సూచించారు. పాఠశాలలో మెస్ కమిటీ తప్పనిసరిగా ఉండాలని విద్యార్థులు తమకు వచ్చే ఆహార పదార్థాలు వాటి సామాగ్రిపై పర్యవేక్షణ ఉంచాలని ఆయన తెలిపారు. అనంతరం ఆయన విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి భగవాన్, గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ సరస్వతి, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు చదువు, వారి సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని నాగవరంలో గల బీసీ వసతి గృహాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం పలు చర్యలు చేపట్టిందని అందులో భాగంగానే విద్యార్థులకు మిస్ చార్జీలను 40 శాతం పెంచిందని, గతంలో ఐదో తరగతి నుంచి ఏడో తరగతి వరకు చెల్లించే డైట్ చార్జీలను రూ.950 నుంచి రూ.1330కి పెంచిందని, ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి వరకు రూ.1,100 నుంచి 1,540 వరకు పెంచిందని తెలిపారు. కాస్మోటిక్ చార్జీలు 8వ తరగతి నుంచి పదో తరగతి వరకు 11 సంవత్సరాల పై బడ్డ బాలికలకు రూ.75 నుంచి 275 పెంచడం జరిగిందని మూడో తరగతి నుంచి ఏడో తరగతి వరకు బాలుర కటింగ్ చార్జీలకు 62 నుంచి 150 కు పెంచిందన్నారు. నాలుగో తరగతి నుంచి పీజీ వరకు ఒకే చోట ఉన్నత విద్యను అభ్యసించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తుందని దీని ద్వారా తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మరింత పటిష్టంగా మారుతుందన్నారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్టూరు మండల నాయకులు మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బాల చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య, పీసీసీ డెలిగేట్ శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్, దిశా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 1060 కేసులు రాజీ

- న్యాయమూర్తి వై.జానకి



లోక్ అదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తి జానకి

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు కోర్టులో శనివారం నిర్వహించిన లోక్‌అదాలత్‌లో మొత్తం 1060 వివిధ కేసుల్లో కక్షిదారులు రాజీ పడినట్లు ఇన్చార్జి న్యాయమూర్తి వై.జానకి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి లోక్ అదాలత్ కమిటీ సభ్యులు అశోక్‌కుమార్, వై.విజయభాస్కర్‌రెడ్డి, న్యాయవాదులు వై.తిప్పారెడ్డి, ముక్తేశ్వర్, కోర్టు కానిస్టేబుల్స్, లోక్‌అదాలత్ సిబ్బంది స్వప్న పాల్గొన్నారు.

బాధితులకు మాజీ ఎమ్మెల్యే బీరం పరామర్శ



బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్

నవతెలంగాణ-వీపనగండ్ల

చిన్నంబాయి మండల పెద్దదగడ గ్రామానికి చెందిన సురేష్ కుమార్తె గుండె సంబంధిత వ్యాధితో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి శని వారం ఆస్పత్రిలో బాలికను పరామర్శించారు. ఆలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొప్పునూరు గ్రామానికి చెందిన చందును పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నవతెలంగాణ-ఆత్మకూరు



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం ఆయన ఆత్మకూరు పట్టణంలోని వివిధ ప్రభుత్వ వసతి గృహాలు, అమరచింత పట్టణ సమీపంలో గల బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహ విద్యార్థులకు ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిందని కావున విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హాస్టల్ నిర్వాకులకు సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి, మండల ప్రత్యేకాధికారి సుబ్బారెడ్డి, తాసిల్దార్ చాంద్‌పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి

ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ విషయంపై సీనియర్ న్యాయవాది తిప్పారెడ్డి ఇదివరకు జరిగిన పరిణామాల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ విషయం శాసనసభలో ప్రస్తావించానని రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా , పట్టణపుర ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

నవతెలంగాణ -పెబ్బేరు



పెబ్బేరులో మాట్లాడుతున్న నాయకులు



మదనాపురంలో భోజనం చేస్తున్న నాయకులు

గురుకుల పాఠశాలల్లో మెనూ ప్రకారం, నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో రవీందర్, మార్కెట్ చైర్పర్సన్ గౌని ప్రమోదినిరెడ్డి అన్నారు. శనివారం పెబ్బేరులోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ గురుకుల పాఠశాలలకు మెస్ కాస్మెటిక్ చార్జీలను 40 శాతం పెంచిందన్నారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని మంచిగా చదివి ప్రభుత్వానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యారినులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్, యుగంధర్ రెడ్డి, శివ, రాములు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం: రాష్ట్రంలో విద్యార్థుల ఎదుగు దలకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపోగు ప్రశాంత్, తహసీల్దార్ అబ్రహం లింకన్ తెలిపారు. మదనాపురం మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను శనివారం అధికారులు, నాయకులు సందర్శించి వసతులను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ అబ్రహం లింకన్, గురుకుల ప్రిన్సిపల్ పరమేశ్వర్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ బెనర్జీ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణవర్ధన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, ప్రధాన కార్యదర్శి జగదీష్, నాయకులు వెంకట్ నారాయణ,కారెడ్డి రవీందర్‌రెడ్డి, నాగన్న యాదవ్, పట్టణ అధ్యక్షులు రామ కృష్ణ,కోశాధికారి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

నవతెలంగాణ-మదనాపురం



మదనాపురం మండలం తిర్మలాయపల్లె గ్రామంలో శనివారం ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బొగ్గు చిన్న బుర్రన్న, శ్రీనివాసులు ఖాళీస్థలంలో పశువుల మేత కోసం 15 ఎకరాలకు చెందిన వరి గడ్డిని నిల్వ చేశాడు. శనివారం మధ్యాహ్నం గడ్డివాము నుంచి ఆకస్మికంగా మంటలు రావడాన్ని గ్రామస్థులు గుర్తించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారనిచ్చారు. వెంటనే అగ్నిమాపక సిబ్బంది దేవేందర్ రెడ్డి, శివప్రసాద్, ఉదయ్ కుమార్, బాలరాజు తదితరులు అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. ప్రమాదంలో రూ.1.50లక్షల నష్టం జరిగిం దని, నిరుపేదనైన తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు బొగ్గు చిన్న బుర్రన్న ప్రభుత్వాన్ని కోరారు.

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వనపర్తి
I.A.No.106 OF 2022
O.S.No. 58 OF 2022

Between :
చంద్రమ్మ ...వాది
మరియు
రవీందర్ మరియు ఇతరులు
...ప్రతివాది R.No.4

To
శ్రీ వారాల విజయ్‌కుమార్ తండ్రి భూషణ్ వయస్సు : 28 సం॥లు, వృత్తి : వ్యవసాయము నివాసము : పాతపల్లి గ్రామము, పెబ్బేర్ మండలము, వనపర్తి జిల్లా

ప్రతివాది R.No.4 సమన్లు

పై కనబరిచిన ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా పై దావాలో వాది యొక్క ప్లాటు నెం. 74. విస్తీర్ణము 177 చ.గల సర్వే నెం. 4, పాతపల్లి గ్రామము, పెబ్బేర్ మండలంలో గలది. మీరు అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నము చేసినందున మీ పై గౌరవనీయులైన మహారాజ శ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో Injunction దావా వేసియున్నారు. ఈ సదరు దావాపై కోర్టులో వారు ఎన్ని మార్లు ప్రతివాది అయిన మీరు నోటీసులు మరియు సమన్లు పంపినా తీసుకొకుండా ఉన్నావు. అందువలన మీకు కోర్టువారి ఆదేశాల మేరకు పత్రికముఖంగా నోటీసులు ఇవ్వడము జరుగుతున్నది. కావున మీరు 2024 డిసెంబర్ నెల 30వ తేదిన పై కోర్టులో మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని ఉ॥ 10.30 ని॥లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలపుకొగలరు లేనిచో మీ పరోక్షముపై దావా విచారించబడును.

(కోర్టు వారి ఆదేశాల మేరకు)
వాయిదా తేది : 30/12/2024

B. Venkateshwar Reddy
G. Dinesh Reddy
K. Thirupathaiah
Smt. V.R. Renuka
S.K. Waheed
B. Anjaneyulu
R. Venkateshwar Reddy
B. Vinay Kumar Reddy
Advocates
Wanaparthy
Ph : 9396800352

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వనపర్తి
O.S.No. 56 OF 2022

Between :
బి. బాలరాజు ...వాది
మరియు
రవీందర్ మరియు ఇతరులు
...ప్రతివాది R.No.4

To
శ్రీ వారాల విజయ్‌కుమార్ తండ్రి భూషణ్ వయస్సు : 28 సం॥లు, వృత్తి : వ్యవసాయము నివాసము : పాతపల్లి గ్రామము, పెబ్బేర్ మండలము, వనపర్తి జిల్లా

ప్రతివాది No.4 సమన్లు

పై కనబరిచిన ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా పై దావాలో వాది తన యొక్క ప్లాటు నెం. 75. విస్తీర్ణము 177 చ.గల సర్వే నెం. 4, పాతపల్లి గ్రామము, పెబ్బేర్ మండలంలో గలది. మీరు అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నము చేసినందున మీ పై గౌరవనీయులైన మహారాజ శ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో Injunction దావా వేసియున్నారు. ఈ సదరు దావాపై కోర్టు వారు ఎన్ని మార్లు ప్రతివాది అయిన మీరు నోటీసులు మరియు సమన్లు పంపినా తీసుకొకుండా ఉన్నావు. అందువలన మీకు కోర్టువారి ఆదేశాల మేరకు పత్రికా ముఖంగా నోటీసులు ఇవ్వడము జరుగుతున్నది. కావున మీరు 2024 డిసెంబర్ నెల 30వ తేదిన పై కోర్టులో మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని ఉ॥ 10.30 ని॥లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలపుకొగలరు లేనిచో మీ పరోక్షముపై దావా విచారించబడును.

(కోర్టు వారి ఆదేశాల మేరకు)
వాయిదా తేది : 30/12/2024

B. Venkateshwar Reddy
G. Dinesh Reddy
K. Thirupathaiah
Smt. V.R. Renuka
S.K. Waheed
B. Anjaneyulu
R. Venkateshwar Reddy
B. Vinay Kumar Reddy
Advocates
Wanaparthy
Ph : 9396800352

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వనపర్తి
I.A.No.
O.S.No. 96 OF 2021

Between :
క్రిష్టయ్య ...వాది
మరియు
ఎస్. జానమ్మ
...ప్రతివాది

To
శ్రీ ఎస్. జానమ్మ భర్త తిరుపతయ్య @ తిరుపతిరెడ్డి వయస్సు : Major, వృత్తి : వ్యవసాయము, నివాసము : సవాయిగూడెం గ్రామము, వనపర్తి మండలం & జిల్లా.

ప్రతివాది సమన్లు

పై కనబరిచిన ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా దావాలో వాది తన యొక్క సర్వే నెం. 262/Extent ACl.logts (వున్నది ప్రస్తుత భూమి AC.0.33 gts ప్రస్తుతము సవాయిగూడెం గ్రామము, వనపర్తి మండలం, జిల్లా. గౌరవనీయులైన మహారాజ శ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో (Suit for Spaific Performance of Sale Agrement) దావా వేసియున్నారు. ఈ సదరు దావాపై కోర్టు వారు ఎన్ని మార్లు ప్రతివాది అయిన మీరు నోటీసులు మరియు సమన్లు పంపినా తీసుకొకుండా ఉన్నావు. అందువలన మీకు కోర్టువారి ఆదేశాల మేరకు పత్రికా ముఖంగా నోటీసులు ఇవ్వడము జరుగుతున్నది. కావున మీరు 2024 డిసెంబర్ నెల 30వ తేదిన పై కోర్టులో మీరు స్వయంగా గాని ఉ॥ 10.30 ని॥లకు న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలపుకొగలరు లేనిచో మీ పరోక్షముపై దావా విచారించబడును.

(కోర్టు వారి ఆదేశాల మేరకు)
వాయిదా తేది : 30/12/2024

B. Venkateshwar Reddy
G. Dinesh Reddy
K. Thirupathaiah
Smt. V.R. Renuka
S.K. Waheed
B. Anjaneyulu
R. Venkateshwar Reddy
B. Vinay Kumar Reddy
Advocates
Wanaparthy
Ph : 9396800352

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వనపర్తి
I.A.No. 104 OF 2022
O.S.No. 56 OF 2022

Between :
బి. బాలరాజు ...వాది
మరియు
రవీందర్ మరియు ఇతరులు
...ప్రతివాది R.No.4

To
శ్రీ వారాల విజయ్‌కుమార్ తండ్రి భూషణ్ వయస్సు : 28 సం॥లు, వృత్తి : వ్యవసాయము నివాసము : పాతపల్లి గ్రామము, పెబ్బేర్ మండలము, వనపర్తి జిల్లా

ప్రతివాది No.R.No.4 సమన్లు

పై కనబరిచిన ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా పై దావాలో వాది తన యొక్క ప్లాటు నెం. 75. విస్తీర్ణము 177 చ.గల సర్వే నెం. 4, పాతపల్లి గ్రామము, పెబ్బేర్ మండలంలో గలది. మీరు అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నము చేసినందున మీ పై గౌరవనీయులైన మహారాజ శ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో Injunction దావా వేసియున్నారు. ఈ సదరు దావాపై కోర్టు వారు ఎన్ని మార్లు ప్రతివాది అయిన మీరు నోటీసులు మరియు సమన్లు పంపినా తీసుకొకుండా ఉన్నావు. అందువలన మీకు కోర్టువారి ఆదేశాల మేరకు పత్రికా ముఖంగా నోటీసులు ఇవ్వడము జరుగుతున్నది. కావున మీరు 2024 డిసెంబర్ నెల 30వ తేదిన పై కోర్టులో మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని ఉ॥ 10.30 ని॥లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలపుకొగలరు లేనిచో మీ పరోక్షముపై దావా విచారించబడును.

(కోర్టు వారి ఆదేశాల మేరకు)
వాయిదా తేది : 30/12/2024

B. Venkateshwar Reddy
G. Dinesh Reddy
K. Thirupathaiah
Smt. V.R. Renuka
S.K. Waheed
B. Anjaneyulu
R. Venkateshwar Reddy
B. Vinay Kumar Reddy
Advocates
Wanaparthy
Ph : 9396800352

మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వనపర్తి
O.S.No. 58 OF 2022

Between :
చంద్రమ్మ ...వాది
మరియు
రవీందర్ మరియు ఇతరులు
...ప్రతివాది R.No.4

To
శ్రీ వారాల విజయ్‌కుమార్ తండ్రి భూషణ్ వయస్సు : 28 సం॥లు, వృత్తి : వ్యవసాయము నివాసము : పాతపల్లి గ్రామము, పెబ్బేర్ మండలము, వనపర్తి జిల్లా

ప్రతివాది No.4 సమన్లు

పై కనబరిచిన ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా పై దావాలో వాది యొక్క ప్లాటు నెం. 74. విస్తీర్ణము 177 చ.గల సర్వే నెం. 4, పాతపల్లి గ్రామము, పెబ్బేర్ మండలంలో గలది. మీరు అక్రమంగా ప్రవేశించడానికి ప్రయత్నము చేసినందున మీ పై గౌరవనీయులైన మహారాజ శ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో Injunction దావా వేసియున్నారు. ఈ సదరు దావాపై కోర్టులో వారు ఎన్ని మార్లు ప్రతివాది అయిన మీరు నోటీసులు మరియు సమన్లు పంపినా తీసుకొకుండా ఉన్నావు. అందువలన మీకు కోర్టువారి ఆదేశాల మేరకు పత్రికముఖంగా నోటీసులు ఇవ్వడము జరుగుతున్నది. కావున మీరు 2024 డిసెంబర్ నెల 30వ తేదిన పై కోర్టులో మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని ఉ॥ 10.30 ని॥లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలపుకొగలరు లేనిచో మీ పరోక్షముపై దావా విచారించబడును.

(కోర్టు వారి ఆదేశాల మేరకు)
వాయిదా తేది : 30/12/2024

B. Venkateshwar Reddy
G. Dinesh Reddy
K. Thirupathaiah
Smt. V.R. Renuka
S.K. Waheed
B. Anjaneyulu
R. Venkateshwar Reddy
B. Vinay Kumar Reddy
Advocates
Wanaparthy
Ph : 9396800352

ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు : ఎమ్మెల్యే

• 108 అంబులెన్స్ సర్వీస్ ప్రారంభం

నవతెలంగాణ - బల్మూరు

ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంల అన్ని మండల కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నూతనంగా 108 అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందుల కొరత లేకుండా చూడాలని అన్ని మందులను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఏమైనా పరిస్థితులు ఉన్నచో తన దృష్టికి తేవాలని వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు వైద్యాధికారిగా ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవ కేసులు పెరిగేలా చూడాలని ఇక్కడ కానీ పక్షంలో అచ్చంపేట, జిల్లా ఆస్పత్రులకు తక్షణం తీసుకెళ్లేందుకు అత్యవసర వాహనాలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి కొరత ఉన్నందున నూతనంగా తాను స్వయంగా బోరు వేయించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆస్పత్రులకు చేర్చేందుకు 108 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజల రక్షణనే ప్రభుత్వ ధ్యేయం, దానిలో భాగంగా ప్రతి మండలానికి రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ట్రస్టు ద్వారా 108 అంబులెన్స్ సర్వీస్‌లను కొనసాగిస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రాణాపాయ ప్రమాదాల నుంచి రక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప వైద్యాధికారి తారా సింగ్, అధికారులు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమ్మెలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు..



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని ఎంఆర్సీ, కస్తూర్బా విద్యాలయ ఎస్ఎస్ఏ ఉద్యోగులు శనివారం నాగర్‌కర్నూ లు జిల్లా కేంద్రంలోని సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెల్దండ మండల ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

మరికల్‌లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక కోసం గ్రామ కమిటీని శనివారం స్పెషల్ ఆఫీసర్ శిరీష, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కమిటీ మెంబర్లుగా కొల్లె నాగలక్ష్మి, పుట్ట శివ లీల, ఎండి.నిరంజన్, బొల్లె నరసింహ, పల్లపు వెంకటస్వామిలను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హత గల వారి ఇండ్లకు వెళ్లి ప్రత్యేక యాప్‌లో వివరాలను అప్‌లోడ్ చేయడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో మరికల్ గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు మడ్డి ఇమాన్ గౌడ్, పుట్ట రాములు, నరేంద్ర చారి, హబీబ్, కొల్లె ఈశ్వర్, కాకం అశోక్, మారేడు నారాయణ, నక్క స్వామి, రమేష్, పల్లపు బాలయ్య, జానకి రాములు, కొల్లె చంద్రయ్య, ఎండి.నహీం పాషా, దాసరి వెంకటస్వామి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

• ఎంపీడీఓ నాగేంద్రం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

పాఠశాలలో చదువుకునే విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంపీడీవో నాగేంద్రం, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ అకుల్ ఆధ్వర్యంలో కామన్ డైట్ ప్లాన్ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో, ఎంఈఓ ముఖ్య అతిథులుగా పాల్గొని డాక్టర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే చిత్ర పటాలకు పూలమాల వేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం కాస్మోటిక్ చార్జీలను పెంపొందించారని,అలాగే పౌష్టికాహారాన్ని అందించేవిధంగా నిర్ణయం తీసుకుందన్నారు. దీనివల్ల గురుకుల పాఠశాలలతో పాటు, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు కూడా వర్తిస్తుందని గురుకులాలలో చదివే విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని, వంట గదులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, తాజా కూరగాయలతోనూ మెనూ ప్రకారం అందించాలని వారు సూచించారు. అనంతరం వారు విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులతో కూర్చొని భోజనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఉంటే గ్రామానికి రక్షణ ఉన్నట్లే

• మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ప్రతి గ్రామంలో గ్రామస్తులంతా కలిసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఆయన పరిశీలించారు. గ్రామస్తులు గ్రామంలో 14 సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రక్రియ జరిగిందని, ఇంకా రెండు సీసీ కెమెరాలు అవసరం ఉందని తెలుపగా వాటిని కూడా ఏర్పాటు చేయాలని వాటికి అయ్యే ఖర్చు తాను ఇస్తానని వారికి సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు గానీ, అసాంఘిక కార్యకలాపాలు జరగవని, సీసీ కెమెరాలు వాటిని చిత్రీకరిస్తాయన్నారు. అందుకోసం దొంగతనాలు అసాంఘిక కార్యకలాపాలు చేయడానికి భయపడతారన్నారు. ఆయన వెంట రాంప్రసాద్, సుదర్శన్, హుస్సేన్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్‌కు రూ.8 కోట్లతో అభివృద్ధి పనులు : మంత్రి జూపల్లి



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ చరిత్రలోనే రూ.8కోట్లతో అభివృద్ధి పనులు చేయనున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కొల్లాపూర్ మున్సిపాలిటీకి మంత్రి టీయూఎఫ్ఐడీసీ ద్వారా ప్రతి వార్డ్‌కు రూ.40లక్షల చొప్పున 20 వార్డ్‌లకు రూ.8 కోట్ల నిధులు మంజూరు చేయించారు. మొత్తం 18 వార్డ్‌లలో డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం కొరకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. మున్సిపాలిటీ చరిత్రలో నగర అభివృద్ధి కొరకు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన మంత్రి ఆయా వార్డ్‌ల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ మున్సిపల్ కమిషనర్, ఆయా వార్డ్‌ల కౌన్సిలర్‌లు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్దతు ధర అమలుకు ప్రత్యేక చట్టం చేయాలి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్

నవతెలంగాణ-అచ్చంపేట

దేశవ్యాప్తంగా రైతులు కష్టపడి పండించిన పంటలు మద్దతు ధర అమలు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, అదేవిధంగా రైతు ఆత్మ హత్యల నివారణ కోసం రుణ విమోచన చట్టం అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అచ్చంపేటలో సీపీఐ(ఎం) మూడవ మహాసభల బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగ ప్రకారం అన్ని రాష్ట్రాలకు సమానంగా నిధులు పంపిణీ చేయవలసిన కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కానీ 30శాతం మాత్రమే నిధులు కేటాయిస్తూ రాష్ట్రాల హక్కులను కాల రాస్తుందన్నారు. మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో దేశవ్యాప్తంగా రైతులు నిరసన వ్యక్తం చేస్తూ 750 మంది రైతులు చనిపోయారు. రైతులు చనిపోతే గాని కేంద్ర ప్రభుత్వం స్పందించలేదన్నారు. పంట మద్దతు ధర కోసం దేశవ్యాప్తంగా 5 రైతు సంఘాలు పోరాటాలు చేస్తున్నాయని గుర్తు చేశారు. రుణ మాఫీ పూర్తిగాకపోవడంతో పురుగుల మందు తాగి రైతులు ఆత్మహత్య చేసుకుం టున్నారు. ప్రతి ఏటా దేశవ్యాప్తంగా 13వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసు కుంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు. వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. 18 శాతం టాక్సీల ద్వారా వసూలు చేసిన సొమ్మును తిరిగి రాష్ట్రాలకు చెల్లించే విధంగా ఎంపీలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, సీనియర్ నాయకులు కిల్ల గోపాలు, గీత, ఆర్ శ్రీను, దేస్యా నాయక్ మల్లేష్, శంకర్ నాయక్, రాములు, సైదులు సయ్యద్, నిర్మల తదితరులు ఉన్నారు.















భారత విద్యార్థి ఫెడరేషన్‌తోనే నా ప్రయాణం ప్రారంభం

• ఎమ్మెల్సీ, ప్రజా కవి గోరటి వెంకన్న



విద్యార్థి దశలోనే భారత విద్యార్థి ఫెడరేషన్‌తోనే నా ప్రయాణం ప్రారంభం అయిందని, కమ్యూనిస్టులు అంటే అభిమానంతోనే ఈరోజు సమావేశానికి రావడం జరిగిందని, భూమి మీద ప్రజలు ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని ఎమ్మెల్సీ ప్రజాకవి గోరేటి వెంకన్న అన్నారు. శనివారం అచ్చంపేటలో సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గోరటి వెంకన్న పాల్గొని మాట్లాడారు. కాలంలో అనేక మార్పుల కారణంగా నేను కూడా కొన్ని రాజకీయ పార్టీలకు వెళ్లవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రధానంగా పేదలకు వైద్యం, విద్య కోసం ఉన్న కాస్త స్థిరాస్తులను అమ్ముకుంటున్నారని చిన్న ఆరోగ్య సమస్యకు లక్షల్లో ఖర్చు అవుతున్న పరిస్థితి ఉందన్నారు. దేశంలో రాష్ట్రంలో, ప్రధానంగా ఉచితంగా విద్య వైద్యం పేదలకు అందించే విధంగా ప్రత్యేక చట్టాలు తీసుకురావడం కోసం కమ్యూనిస్టులు పార్టీలు ఉద్యమించవలసిన సమయం వచ్చిందన్నారు. కమ్యూనిజం అంటేనే నిజం పేద ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటాలు చేసి ఊరు విస్తరించి నల్లమలలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిందన్నారు. ఈ ప్రాంతంలో రహీం, అంతయ్యలు ప్రజల కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని కొనియాడారు. కమ్యూనిజం పైన పాట పాడుతూ ప్రజలను మెప్పించారు. భవిష్యత్తులో ప్రజలకు పేదలకు కచ్చితంగా ఎర్రజెండా అండగా ఉండాలని సూచించారు.

పౌష్టికాహారం అందించేందుకు చార్జీల పెంపు

• ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి

నవతెలంగాణ-బిజినేపల్లి

తెలంగాణ ప్రభుత్వం గురుకుల పాఠశాల, కళాశాల, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు నూతన కామన్ మెనూ డైట్ ఛార్జీలు పెంచిందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో డైట్ మెనూ డైట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు గత 16 సంవత్సరాల క్రితం నిర్ణయించిన డైట్ చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తేనే విద్యపై దృష్టి సారించి విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించవచ్చని అందువల్లే ప్రభుత్వం తీసుకు వచ్చిన అన్ని పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా విద్యార్థులతో పాటు సహపంక్తి భోజనం చేశారు. నియోజకవర్గంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. నవంబర్ మాసం నుంచి పెంచిన మెస్ చార్జీలు అమలులోకి వచ్చాయని వివరించారు. సమావేశంలో ఎమ్మార్వో జనంపల్లి శ్రీరాములు, ఎంపీడీవో కథలప్ప, ప్రిన్సిపాల్ సుమతి, పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మిద్దె రాములు, సీనియర్ నాయకులు కత్తి ఈశ్వర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకట స్వామి, అమృత్ రెడ్డి, మాజీ సర్పంచి గంగానమని తిరుపతయ్య, గిరిజన నాయకులు వాల్యా నాయక్, పండ్ల భాష, సైదులు, ఎండి.ముక్తార్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.





తెలకపల్లి : తెలంగాణ ప్రభుత్వం గురుకుల పాఠశాల, కళాశాల, సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన కామన్ మెనూ డైట్ చార్జీలను లాంచింగ్ శనివారం మండల కేంద్రంలోని అన్ని గురుకుల విద్యాలయాల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి అందరూ అధికారులతో కలిసి ప్రారంభించినట్లు తహసీల్దార్ జాకీర్ అలీ, మండల ప్రత్యేక అధికారి రాంలాల్, ఎంపీడీవో శ్రీనివాసులు, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆయా గురుకుల పాఠశాలల, సంక్షేమ హాస్టల్ల, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, వార్డెన్లు విద్యార్థులు పాల్గొన్నారు.



వెల్దండ : రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలలో విద్యాభ్యాసం చేసే ప్రతి విద్యార్థికి నాణ్యమైన పౌష్టికమైన ఆహారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మండల వ్యవసాయ అధికారి శోభారాణి, ఏకలవ్య గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పర్దీప్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన నూతన డైట్ మెనూ ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలకు భారీగా తరలిన సీపీఐ(ఎం) శ్రేణులు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని గ్రామాల నుంచి సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా మూడో మహాసభలకు సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, కష్టజీవులు అధిక సంఖ్యలో అచ్చంపేటకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్, హనుమంతు, శ్రీనివాసులు, ఆంజనేయులు, తిరుపతయ్య, చిట్టెమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : సీపీఐ(ఎం) మూడవ మహాసభలను పురస్కరించుకొని కోడేరు మండల కేంద్రంతో పాటు తీగలపల్లి, రాజాపూర్, సింగయిపల్లి తదితర గ్రామాల నుంచి సీపీఐ(ఎం) శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామం నుంచి సీపీఐ (ఎం) శ్రేణులు భారీ సంఖ్యలో తరలి రావడంతో సీపీఐ (ఎం) మండల కార్యదర్శి పి.నరసింహ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బల్మూరు : అచ్చంపేటలో జరుగుతున్న సీపీఐ(ఎం) మహాసభలకు మండల కేంద్రం బల్మూరు నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ అచ్చంపేటలో జిల్లాస్థాయి మూడవ మహాసభలను విజయవంతం చేసేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వెళుతున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో ఎర్రజెండాలతో ఊరేగింపుగా వెళ్తూ స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తరలి వెళ్లారు. మహాసభలకు తరలి వెళ్లిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు ఎండి.లాల్ అహ్మద్, కృష్ణయ్య, ఆంజనేయులు, అరుణ, మాసయ్య, బాబర్, గ్రామాల అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





విద్యార్థినీల భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

• జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

నవతెలంగాణ-తిమ్మాజిపేట / బిజినపల్లి

కేజీబీవీ విద్యార్థినీల భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నాగర్‌కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం తిమ్మాజిపేట, బిజినపల్లి మండల కేంద్రాల్లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పెడుతు న్న భోజనం, వంట సరుకులు, కూరగాయలు తనిఖీ చేసి శుచి, శుభ్రత తప్పనిసరిగా పాటించాలని, విద్యా ర్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచిం చారు. పాఠశాల పరిసరాలు, వంటగది, స్టోర్‌రూమ్, తరగతి గదుల్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల పరిసరాలతో పాటు విద్యార్థులు నిద్రించే గదులు, టాయిలెట్లు, వంటశాలల్లో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, శుద్ధి చేసిన నీటిని అందించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఇటీవలే ప్రభుత్వం నుంచి వచ్చిన బ్లాంకెట్లను విద్యార్థులకు అందజేశారు. ఆయన వెంట కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి, కేజీబీవీ ప్రత్యేక అధికారి సుజాత, బిజినపల్లి తహసీల్దార్ జనంపల్లి శ్రీరాములు, నాగలక్ష్మి, కేజీబీవీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.





ఆలయ భూములు కబ్జా చేస్తే సహించం : ఎమ్మెల్యే

• ఆంజనేయస్వామి ఆలయం ప్రారంభం



నవతెలగాణ-బిజినేపల్లి

ఆలయ భూములు కబ్జా చేస్తే సహించమని, గ్రామ అభివృద్ధికి భూవిరాళాలు హర్షనియమని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. గ్రామ అభివృద్ధికి, ఆలయ నిర్మాణానికి కూచుకుళ్ల రేఖా రెడ్డి, రఘునాథ్ రెడ్డిలు భూములను దానం చేయడం హర్షనీయమన్నారు. శనివారం బిజినేపల్లి మండలం శాయిన్‌పల్లి గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు. కూచుకుళ్ల వంశానికి చెందిన రేఖా రెడ్డి, రఘునాథ్ రెడ్డిలు ఆలయ నిర్మాణానికి భూమిని దానం చేయడమే కాకుండా లక్ష రూపాయల విలువైన వస్తువులను అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి భూములు కబ్జాకు గురికాకుండా రెవెన్యూ అధికారులు అన్ని చర్యలు తీసుకొని హద్దులు నిర్మించాలని ఆదేశించారు. త్వరలో జరిగే బొడ్రాయి పండుగకు తప్పనిసరిగా హాజరవుతానని అన్నారు. కార్యక్రమంలో ఆలయ దాతలు రేఖా రెడ్డి, రఘునాథ్ రెడ్డి, భారతి, మాజీ సర్పంచ్ ఆవంతి శంకర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులున్నారు.

ఆలయ మరమ్మతులకు సిమెంట్, ఇటుకలు విరాళం



వెల్దండ : మండల కేంద్ర సమీపంలోని శివుని గుట్ట ఆలయ నిర్మాణం మరమ్మత్తు పనులకు మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి పురుషోత్తమాచారి 6 ట్రిప్పుల సిమెంట్, ఇటుకలు విరాళంగా ప్రకటించారు. ఆలయాన్ని నిర్మాణం మరమ్మత్తులకు తనవంతుగా తన కంపెనీ నుంచి సిమెంట్, ఇటుకలు విరాళంగా అందించనున్నట్లు ఆయన తెలిపారు.

శివుని గుట్టలో బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభం..

మండల కేంద్ర సమీపంలోని శివుని గుట్టలోని ఆలయాల నిర్మాణ కోసం శనివారం ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో దాత రంగనాథ సహకారంతో బోర్ డ్రిల్లింగ్ పనులు ప్రారంభించారు. అనంతరం శివుని గుట్టలోని ఆలయాల నిర్మాణాలకు భూమి పూజలు చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్, వెంకటేష్, సంతోష్, పురుషోత్తమాచారి, కొండల్ యాదవ్, దేవేందర్ తదితరులున్నారు.



ప్రభుత్వ హామీలు అమలు చేయాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-నారాయణపేట

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్, దామరగిద్ద మండల కార్యదర్శి అంజిలయ్య విమర్శించారు. దామరగిద్ద మండల కేంద్రంలో శనివారం జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు నారాయణపేట-కోడంగల్ మంజూరు చేసినందుకు దన్యవాదాలు తెలిపారు. మంజూరై 10 నెలలు దాటి టెండర్లు పూర్తయిన పనులు ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికీ పేదలకు ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయలేదన్నారు. మహిళలకు రూ.2500, ఏటా కౌలు రైతులకు రూ.15 వేలు, భూమిలేని కులీలకు రూ.12వేలు ఊసెత్తడం లేదన్నారు. రైతుల రుణ మాఫీ పూర్తిస్థాయిలో చేయడంలో జాప్యం చేయడం సరైంది కాదన్నారు.వెంటనే రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కంసాన్‌పల్లి, మరికల్, లింగంపల్లి, కన్మనూర్, గత్ప, పిడ్డెంపల్లి తదితర గ్రామాల్లో పేదలు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు జోషి, అరుణ్, మొగులప్ప, సాధు, కనకప్ప, శ్రీనివాస్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పేద క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

- భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి
- అథ్లెటిక్స్ క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్సుల అందజేత



నవతెలంగాణ-ధన్వాడ

పేద క్రీడాకారులను ప్రోత్సహించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లాలో అథ్లెటిక్ క్రీడాకారులకు రూ.35వేల విలువగల డ్రెస్సులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం కారణంగా చదువులకు దూరమవుతున్న విద్యార్థులను, పేదరికంతో క్రీడారంగంలో వెనుకబడి ఉన్న క్రీడాకారులకు చేయూతనిచ్చేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. గతంలో తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో మంది క్రీడాకారులకు, పేద విద్యార్థులకు పుస్తకాలు, స్పోర్ట్స్ డ్రెస్సులు, ల్యాప్‌టాపులను అందించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తమ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్సులను అందించిన రాజ్ కుమార్ రెడ్డిని అథ్లెటిక్ విభాగం నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ పీఈటీ సురేష్, డైరెక్టర్ రమణ, శ్రీధర్, నరసింహులు, గణేష్, విద్యాసాగర్, భానుప్రకాష్, కోచ్ హారిక, ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, బాలాజీ, గోపాల్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, ఉమేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, సంతోష్, అభిషేక్ రెడ్డి, రమణ, సభ్యులు పాల్గొన్నారు.


గ్రూప్-2 పరీక్షలకు పోలీసుల బందోబస్తు



నవతెలంగాణ-నారాయణపేట

గ్రూప్-2 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని పరీక్షా కేంద్రాల వద్ద మొత్తం 60మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సీఐ శివ శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి పేట పోలీస్ స్టేషన్‌లో భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రూప్-2 పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 (144) సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎవరు గుంపులు గుంపులుగా ఉండరాదని, ప్రత్యేకంగా పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రం చుట్టూ 360 డిగ్రీలలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రం సమీపంలో జిరాక్స్ సెంటర్స్, ఇంటర్‌నెట్ సెంటర్స్ మూసి వేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోనికి అభ్యర్థులు, చీఫ్ సూపరింటెంట్స్, అబ్జర్వర్లకు బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు మాత్రమే అనుమతి ఉందని, పోలీసులు ఎవరు కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరాదని గేటు దగ్గర అప్రమత్తంగా ఉండి ప్రజలు ఎవరు గుమిగూడ కుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాటు చేసి అక్కడనే వాహనాలు దూరంగా ఉంచాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వహించే వారు అప్రమత్తంగా ఉండాలని తమకు కేటాయించిన దగ్గర ఉండి పరీక్ష పూర్తయ్యే వరకు, పేపర్లు రిటర్న్ వెళ్లే వరకు అక్కడే విధుల్లో ఉండాలని తెలిపారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోనికి పంపేటప్పుడు గేటు దగ్గర క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.

17న ఛలో హైదరాబాద్ : టీయూసీఐ



నవతెలంగాణ-నారాయణపేట

ఈనెల 17న ఛలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌లో జరిగే ధర్నాను గ్రామపంచాయతీ కార్మికులు విజయవంతం చేయాలని టీయూసీఐ జిల్లా కార్యదర్శి బి.నర్సిములు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో శనివారం గ్రామపంచాయతీ కార్మికుల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న రెండు నెలల నుంచి ఆరు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేట జిల్లాలో వెయ్యిమంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మికుల జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా లాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కూడా అమలు కావడం లేదని అన్నారు. శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని, చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. జీతాలను వెంటనే చెల్లించకుంటే ఆందోళనకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జీపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎదిరింటీ నర్సిములు, బోయిన్‌పల్లి రాము, ఎ.నరసింహ, కృష్ణయ్య, రాంచందర్, మల్లేష్, ఆనందు, రఘు తదితరులు పాల్గొన్నారు.

మఖ్తల్ జాతరకు మంత్రి కొండా సురేఖ రాక

- ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆహ్వానం మేరకు నేడు పర్యటన



నవతెలంగాణ-మఖ్తల్

మఖ్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హజరుకానున్నారు. రథోత్సవం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు మంత్రి కొండా సురేఖ పడమటి ఆంజనేయ స్వామిని దర్శించుకోనున్నట్లు కాంగ్రెస్ నేతలు కట్టా సురేష్ గుప్తా, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎ.రవి కుమార్, గాయత్రి అనిల్ తెలిపారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రి సురేఖని కలిసి ఆహ్వానించడంతో మఖ్తల్ జాతరకు వస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మఖ్తల్ జాతర ఉత్సవాలను ఈసారి కనివినీ ఎరుగని రీతిలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ ఇంత ఘనంగా చేపట్టలేదని, స్థానికుడు, మఖ్తల్ పట్టణంలోనే పుట్టి పెరిగిన వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే కావడంతోనే మఖ్తల్ జాతరకు సరికొత్త శోభ వచ్చిందని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు స్వామి వారిని దర్శించుకునేలా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశారని అన్నారు.

కొత్త మెనూ అమలు చేయాలి : కలెక్టర్







నవతెలంగాణ-నారాయణపేట

విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ, డైట్ చార్జీలు తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం నారాయణపేట పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్, ఎస్పీ యోగేష్ గౌతమ్ సందర్శించారు. పాఠశాల సందర్శనకు వచ్చిన కలెక్టర్, ఎస్పీలకు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతన మెనూ ప్రారంభోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పుడు ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజు అని చెప్పారు. 8 సంవత్సరాల తర్వాత 40 శాతం డైట్, 16 సంవత్సరాల తర్వాత 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి హాస్టల్లో తల్లిదండ్రులు, పిల్లలు ఈ నూతన మెనూ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోని వసతి గృహాలలో ఐఏఎస్, ఐపీఎస్, ఆల్ ఇండియా సర్వీసెస్‌కు చెందిన సీనియర్ అధికారులు నూతన మెనూ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. నూతన మెనూ అమలులో ప్రోటోకాల్ పాటించాలని, హెడ్ బుక్ నిర్వహించాలన్నారు. కిచెన్, స్టోరేజ్, పర్చేజ్ లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇకపై ప్రతివారం వివిధ రకాల వంటలతో విద్యార్థులు రుచికరమైన అల్పాహారం, భోజనం చేస్తారని చెప్పారు. నూతన మెనూను సక్రమంగా అమలు చేయాలని సూచించారు. వంట చేసే సమయంలో అన్ని జాగ్రత్తలు పాటించాలని, ఇంట్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో, వసతి గృహాల్లో కూడా అవే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా స్టాఫ్ కమిటీ టేస్ట్ రిజిస్టర్ నిర్వహించాలన్నారు. తప్పనిసరిగా టీచర్లు తిన్న తర్వాతే విద్యార్థులకు భోజనం వడ్డించాలని, మెస్ కమిటీ పర్యవేక్షణ ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు నెలలో ప్రతి రెండో శనివారం విజిట్ చేస్తారని, ఆ సమయంలో ఏమైనా సమస్యలు గుర్తిస్తే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఉపాధ్యాయులు అధికారులు సమన్వయంతో పనిచేస్తే నే కొత్త మెనూ సక్రమంగా అమలు జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాల వసతి గృహాల్లో ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేయాలని, జిల్లాస్థాయి అధికారులు ఆ ఫిర్యాదుల పెట్టెలో విద్యార్థులు వేసిన ఫిర్యాదులను పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. తాను స్థానిక గురుకుల పాఠశాలను ఐదు సార్లు సందర్శించానని, ఒకరోజు విద్యార్థినులతో ఇంట్రాక్ట్ అయి ఇక్కడే రాత్రి భోజనం చేసి బస కూడా చేశానని గుర్తు చేశారు. విద్యార్థులకు పోషక ఆహారంతో పాటు చక్కటి విద్యను అందించేందుకు అందరం కృషి చేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పోషకాహారం, విద్యను పొందడం విద్యార్థుల హక్కు అని తెలిపారు. కొత్త మెనూ ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయమని, అమలు చేయాల్సిన బాధ్యత అందరిదన్నారు. పోలీసు శాఖ తరపున తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలోని డైనింగ్ హాల్‌లో నూతన మెనూ కార్యక్రమాన్ని ఎస్పీతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముచ్చటించారు. కొత్త మెనూ ప్రకారం భోజనం ఎలా ఉందని విద్యార్థినులను, తల్లిదండ్రుల అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్ ఆకృతులు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె అనసూయ, మార్కెట్ చైర్మన్ శివ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ మహేష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యామిని, అధ్యాపక బృందం, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

ధన్వాడ : తహసీల్దార్ సింధుజ, అగ్రికల్చర్ ఏవో బీసీ బాలుర హాస్టల్లో డైట్ చార్జీల పెంపు సందర్భంగా శనివారం పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దాలని కోరారు. పిల్లలకు సంబంధించి వంట శాలను, అక్కడ తయ్యారు చేస్తున్న వంటలను పరిశీలించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ యాదయ్య, రాజు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రుల పేరు గ్రామం పేరు తీసుకుని రావాలని ఆర్డిఓ కార్యాలయం తహసిల్దార్ మల్లికార్జున్ వ్యవసాయ శాఖ ఏవో గణేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని ఎస్సీ బాలుర హాస్టల్లో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెరగటంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ (హెచ్ డబ్ల్యు ఓ) జగదీశ్వర్ రెడ్డి తో పాటు విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

జిల్లాలో 13 కేంద్రాలు : కలెక్టర్



జిల్లాలో గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు మొత్తం 13 కేంద్రాలు టీజీపీఎస్సి ఏర్పాటు చేసింది. పరీక్షల విధుల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి పూర్తి శిక్షణ ఇచ్చారు. ఇప్పటికే అభ్యర్థుల హాల్ టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు కలెక్టర్ నేతృత్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఇప్పటికే శిక్షణ అందించారు. టీజీపీఎస్సి ఆధ్వర్యంలో గ్రూప్-2 నిర్వహణకు అధికారులు జిల్లా వ్యాప్తంగా మొత్తం 13 పరీక్ష కేంద్రాలలో పూర్తి ఏర్ఏర్పాట్లు చేశారు. వాటిలో కావాల్సిన సౌకర్యాలు సమకూర్చారు. ఈ పరీక్షకు జిల్లా నుంచి మొత్తం 3,994 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. వీరిలో 12 మంది దివ్యంగులు, డిపార్ట్‌మెంటల్ అధికారులు 13, చీఫ్ సూపరిండెంట్లు 13, అబ్జర్వర్లను నియమించారు. ప్రజావాణి కార్యాలయంలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్‌లో 8:30 నుంచి మధ్యాహ్నం సెషన్‌లో 1:30 నుంచి అనుమతించడం జరుగుతుంది. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9:30గంటలకు, మధ్యాహ్నం 2:30గంటలకు మూసి వేస్తారు. దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరినిఅనుమతించరు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు తమ వెంట బ్లూ, బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వం చేజారి చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలి. హాల్ టికెట్‌పై పాస్పోర్ట్ సైజ్ ఫోటో ముద్రించి తీసుకెళ్ళాలి. ఒకే హాల్ టికెట్ ను పరీక్ష మొత్తం వినియోగించాలి. హాల్ టికెట్‌లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్‌కు అప్పగించాలి. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందు వచ్చి చూసుకోవాలి. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ ఫోన్, పెన్ డ్రైవ్ ,బ్లూ టూత్ డివైసెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదు. చెప్పులు మాత్రమే వేసుకుని రావాలి. షఉస్ వేసుకోవద్దు. సెల్ఫోన్ బ్లూటూత్ ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అభ్యర్థులు తీసుకువచ్చినట్లైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు. బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళరాదు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదు. బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ టాటూ వంటివి పెట్టుకోవద్దు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్‌పై సంతకం పెట్టాలి.మోడల్ ఓఎంఆర్ షీట్లను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలి. ఓఎంఆర్ షీట్‌ను సరిగా చెక్ చేసుకోవాలి. పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులు పరీక్షా హాల్‌ను విడిచి వెళ్లడానికి వీలులేదు. గంట ముందే చేరుకోవాలి. గ్రూప్-2 పరీక్ష రాసే అభ్యర్థులు వారికీ కేటాయించిన కేంద్రానికి నిర్దేశిత సమయానికంటే గంట ముందే చేరుకోవాలి. టీజీపీఎస్సీ నిబంధనలు కచ్చితంగా పాటించాలని కోరారు.

• సోమవారం ప్రజావాణి రద్దు..

నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి హాలులో సోమవారం జరిగే ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-2 పరీక్షల నేపథ్యంలో అధికారులందరు పరీక్ష విధులకు హాజరు కావడంతో ప్రజావాణి రద్దు చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

మరికల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ



నవతెలంగాణ-మరికల్

వార్షిక తనిఖీల్లో భాగంగా డీఎస్పీ ఎన్.లింగయ్య శనివారం మరికల్ పోలీస్ స్టేషన్ తనిఖీ నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలించి వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు పోలీస్ స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని, వారానికి ఒకసారి శ్రమదానం నిర్వహించాలని సూచించారు. పోలీసులు ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉండాలని బాధితులు ఏ సమయంలోనైనా పోలీస్ స్టేషన్‌కు వస్తే అందరికీ సమాన న్యాయం అందేలా చూడాలని, బాధితులు తీసుకొచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉంచరాదని సూచించారు. ఒకవేళ ఫిర్యాదు పెండింగ్‌లో ఉంటే ఫిర్యాదుకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు బాధితులకు తెలుపుతూ ఉండాలని, ప్రజలకు పూర్తి భద్రత, భరోసా కల్పించాలని సూచించారు. అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు చేయాలని, అక్రమ వ్యాపారాలు చేసే వారిపై, రౌడీలు, సస్పెక్ట్స్ వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేసి ప్రతి రోజు వారిని తనిఖీలు నిర్వహించాలి.

పోలీస్ స్టేషన్ లో పెండింగ్ ఫైల్స్‌ను తనిఖీ నిర్వహించి పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. వర్టికల్స్ నిర్వహణ, హెచ్ఆర్ఎంఎస్ ఆన్‌లైన్ వినియోగించు విధానం, టీఎస్ క్యాంపస్ ఆన్‌లైన్‌లో కేసుల వివరాలు నమోదు చేయు మొదలగు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి పిటిషన్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దొంగ తనాల నివారణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘ ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు జీడి ఎంట్రీ, సిబ్బందికి రోల్ కాల్స్ నిర్వహించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ప్రజలకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించి, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, అలాగే సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాలో చూపి మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్సై రాము, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం అమలు చేయాలి

ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయ రాములు



నవతెలంగాణ-ధన్వాడ

మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కమిటి సభ్యులు విజయ రాములు డిమాండ్ చేశారు. శనివారం పేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో జిల్లా మధ్యాహ్న భోజన కార్మిక మొదటి మహాసభ నిర్వహించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించే లక్ష్యం నెరవేరాలంటే రూ.24వేల మెస్ ఛార్జీలు పెంచాలన్నారు. అదేవిధంగా గుడ్లు, గ్యాస్, సర్కులు రాష్ట్ర ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. వంట కార్మికులకు వేతనం రూ.10వేలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. పాఠశాలలో వంట చేయుటకు కావలసిన వంట షెడ్లు, తాగునీటి వంటి మౌలిక వసతులు ప్రభుత్వమే కల్పించాలన్నారు. ప్రతి పాఠశాలలో అల్పాహారంపై టిఫిన్ మెనూ రూ.30లకు పెంచాలన్నారు. వంట కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. రాగి జావకు ప్రతి విద్యార్థికి రెండు రూపాయలు చెల్లించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయి చేయాలని ముఖ్యమంత్రికి ఈనెల 22న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం భోజన కార్మికులు 22న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్రాన్నిర్మాణ మహాసభజయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు నర్సింలు, మోస, ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా గౌరవ అధ్యక్షులు పి.వెంకటేష్, మధ్యాహ్న భోజన కార్మికులు అధ్యక్షురాలు రేకమ్మ, ఉపాధ్యక్షుడు బాబన్న, ప్రధాన కార్యదర్శిగా జ్యోతమ్మ, సహాయ కార్యదర్శిగా పద్మమ్మ కోశాధికారిగా అనంతమ్మ, కమిటీ సభ్యులుగా మాణిక్యమ్మ, దేవమ్మ సువర్ణ, శివలీల, జ్యోతి, మాణిక్యమ్మ, పావని, లక్ష్మీ దేవమ్మ, మొనమ్మాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ-నారాయణపేట

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్క్ దగ్గర చేస్తున్న సమ్మె శిబిరానికి శనివారం సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకట్రామా రెడ్డి, బాల్ రాం, పీడీఎస్‌యూ నాయకులు సాయి కుమార్ మద్దతు తెలిపారు. శనివారం వినూత్న రీతిలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి పర్మినెంట్ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా గత 3 రోజులుగా సమ్మె చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని విమర్శించారు. విద్యాశాఖ పరిధిలో సమగ్ర శిక్ష ఉద్యోగులుగా 18-20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కనీస వేతనం ఇవ్వకుండా, శ్రమ దోపిడీకి గురిచేయడం, పే స్కేల్ అమలు చేయకుండా, చట్టబద్ధమైన ఉద్యోగికి ఇవ్వాల్సిన కనీస సౌకర్యాలు ఇవ్వకుండా, ఉద్యోగులను బానిసల మాదిరిగా పని చేయించుకోవడం అన్యాయమని విమర్శించారు. ఉద్యోగుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే ఆమోదించి వారిని విధుల్లోకి పంపాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యోగుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సమ్మెలో ఊట్కూరు సమగ్ర శిక్ష ఉద్యోగులు..



నవతెలంగాణ-ఊట్కూర్

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెలో ఊట్కూర్ మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొనడం జరిగిందని సమగ్ర శిక్ష ఉద్యోగులు హస్మత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం నవ తెలంగాణతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి హనుమకొండలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత పే స్కేల్ అమలుకై నిరవధిక సమ్మెలో పాల్గొనడం జరిగిందన్నారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులుగా చేయాలని కోరారు. డీఎస్సీ నియామకాల్లో 30శాతం వెయిటేజ్ ఇవ్వాలన్నారు.

శవ పేటికను బహుకారణ



నవతెలంగాణ-క్రిష్ణా

ఈరన్న గౌడ మాలి పాటిల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివరాజ్ పాటిల్ గ్రామ ప్రజల అనుకూలత కొరకు శవ పేటికను అందచేశారు. శనివారం మండల కేంద్రంలోని జ్ఞాన సంగమ ప్రవేట్ పాఠశాలలో గ్రామ నాయకుల ఆధ్వర్యంలో అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నాన్న జ్ఞాపకార్థం ఆయన కలను సహకారం చేసేందుకు కృషిలో భాగంగా ప్రజలకు అవసర ఉన్న శవ పేటికను అందచేయడం ఈ పరిసర ప్రాంతా ప్రజలకు అనుకూలంగా ఉంటుందని ముందుముందు ఇంకా అనేక కార్యక్రమాలను ఈ ట్రస్ట్ ద్వారా చేయనున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ గౌడ్, బర్మానోర్ సురేష్, శంక్రప్ప, డీకే కిష్టప్ప, జగదీష్ గౌడ, సంగప్ప గౌడ, జవహరలాల, ఆంజనేయ, భిమ్సి, శంకర నాయక, తిమ్మప్ప, హన్మేశ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ గద్వాల
ఆదివారం | డిసెంబర్ 15. 2024 | www.navatelangana.com

శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

నవతెలంగాణ -మల్దకల్

మండల కేంద్రంలోని ఆదిశేలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని జిల్లా సెషన్స్ జడ్జి కే కుష కుటుంబ సమేతంగా దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఆలయ అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు చేయించారు.



దొడ్డి కొమురయ్య కురుమ భవనం ప్రారంభం

నవతెలంగాణ ధరూర్

కోకాపేటలో నూతనంగా నిర్మించిన దొడ్డి కొమురయ్య కురుమ భవనం ప్రారంభోత్సవంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,గద్వాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ రాష్ట్ర మంత్రులు, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,ప్రజాప్రతినిధులతో కలిసి సిఎం ప్రారంభించారు.



తిమ్మప్ప స్వామి జాతర విజయవంతం చేయాలి : సరితమ్మ



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని ఆదిశిల క్షేత్రం స్వయంభు లక్ష్మీ వేంకటేశ్వర స్వామి (మల్దకల్ తిమ్మప్ప స్వామి) జాతర ఉత్సవాల సందర్భంగా శుక్రవారం అర్ధరాత్రి జరిగిన స్వామివారి కళ్యాణ మహోత్సవంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పట్టు వస్త్రాలు సమర్పించారు. కళ్యాణంలో పాల్గొన్నారు... అంతకుముందు సరితమ్మ ను ఆలయ కమిటీ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం సరితమ్మ మాట్లాడుతూ మల్దకల్ జాతరకు సంబందించి భక్తులకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక తో బందోబస్తు ఏర్పాటు చేసి స్వామి వారి తెప్పోత్సవం, రథోత్సవం, తో పాటూ మూడు రోజుల పాటు భక్తులు అధికంగా ఉంటారని అందుకు తగ్గట్టుగా,భక్తులకు ఏలాంటి ఆ సౌకర్యాలు కలుగా కుండా చూసుకోవాల్సిన బాధ్యత పోలీస్ అధికారులు, సిబ్బంది పై ఉందని అన్నారు. భాద్యతగా విధులు నిర్వహించి జాతరను విజయవంతంగా భక్తులు ప్రశాంత వాతావరణంలో జాతరను జరుపుకునేల చూడాలనీ సరితమ్మ ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, పెదొడ్డి రామకృష్ణ,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, తాటికుంట రాం చందర్ రెడ్డి,ఆనంద్ గౌడ్,సిక్కిల మల్దకల్, రాముడు, కిష్టన్న,ఎల్కూర్ తిమ్మప్ప, నర్సింహులు,ధోని ఆంజనేయులు,అయ్యప్ప,బోరుబండి వీరన్న జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ :మండలం కేంద్రంలోని స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర (తిమ్మప్ప స్వామి) బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి శ్రీ బండ్ల జ్యోతికి ఈవో ,వేద బ్రాహ్మణులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి,సత్యం రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, చైర్మన్ తిమ్మారెడ్డి మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, ఆలయం చైర్మన్ ప్రహల్లాద రావు, నాయకులు అజయ్ ,వెంకటన్న,నర్సింహులు, రాముడు,నరేందర్,మధునాయకి,చంద్రశేఖర్ రెడ్డి,శేషం పల్లి నర్సింహులు దేవేందర్ రెడ్డి, భాస్కర్ గౌడ్ , పరశురాముడు , ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యానికి పౌష్టికాహారం అవసరం

- కలెక్టర్ బి ఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం పౌష్టికాహార ప్రణాళికను అమలు చేస్తూ, వారికి మంచి ఆరోగ్యం, భవిష్యత్తును అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సమీకృత బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన యూనిఫామ్ డైట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ముఖ్య అతిథులుగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి, ఎస్‌టీపీ హ్యాండ్ బుక్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళిక ద్వారా విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారాన్ని అందిస్తూ, వారి ఆరోగ్యం కోసం ప్రతి విద్యార్థికి నెల డైట్ ఖర్చును 1100 రూపాయల నుంచి 1540 రూపాయలకు పెంచినట్లు తెలిపారు. ప్రభుత్వం ఈ కార్యక్రమం ద్వారా వెనకబడి ఉన్న వర్గాలకు పౌష్టికాహారం అందించి, వారు మంచి విద్యను అభ్యసించి తమ భవిష్యత్తును మెరుగుపర్చుకుంటారని అన్నారు. విద్యార్థులు డాక్టర్, ఐఏఎస్, ఐపీఎస్ కావాలంటే ప్రతి రోజూ పాఠశాలకు హాజరై, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ వంద శాతం అటెండెన్స్‌తో కష్టపడి చదువుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలతో సమానంగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు, ఇటీవలే 12.60 లక్షల వ్యయంతో మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో 10/10 జీపీఏ సాధించేందుకు కష్టపడి ఇష్టంగా చదవాలని అన్నారు. సాయంత్రం 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని, తల్లిదండ్రులు చదువు ఎంత ముఖ్యం అనే విషయాన్ని గుర్తించి, తమ పిల్లలను పాఠశాలలకు పంపించి, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మంచి భోజన సదుపాయాలు అందించేందుకు ముఖ్యమంత్రి ఎనిమిది సంవత్సరాల తర్వాత విద్యార్థి డైట్ చార్జీలను 40 శాతం పెంచినట్లు తెలిపారు. అదేవిధంగా, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులుబలంగా ఉండాలంటే మంచి పౌష్టికాహారం అవసరమని అన్నారు. విత్తనం కష్టాలను ఎదుర్కొని బలంగా చెట్టు ఎదిగినట్లుగా, మీరు కూడా కష్టాలను తట్టుకుని గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు. మంచి పౌష్టిక ఆహారం, ఆరోగ్యం బాగుండాలని ఉద్దేశంతో ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. చిన్న వయసులోనే మంచి ఆహారం తీసుకుంటూ భవిష్యత్తులో గొప్ప స్థాయిలలోకి చేరి, మంచి ఆఫీసర్లుగా ఎదగాలని విద్యార్థులకు అయన సూచించారు.

విద్యార్థులు శ్రద్ధతో చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనంతరం కలెక్టర్,ఎస్పీ విద్యార్థులు,తల్లిదండ్రులతో కలిసి స్పెషల్ మెనూలోని చికెన్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఏడి మైన్స్ బి.వి రమణ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సి సంక్షేమ శాఖ అధికారి సరోజా, వార్డెన్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



ఈ నెల 15, 16 (ఆదివారం ,సోమ వారం) తారీఖులలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో జరుగునున్న గ్రూప్-2 కేంద్రాల వద్ద జిల్లా లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలియజేశారు.గద్వాల్ జిల్లా కేంద్రంలోని 22 పరీక్ష కేంద్రాలు, ఎర్రవల్లి చౌరస్తా లో 3 పరీక్షా కేంద్రాలు మొత్తం 25 కేంద్రాల వద్ద సుమారుగా 150 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 8,722 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, అందుకు సంబంధించి 5 రూట్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరీక్షకు వచ్చే అభ్యర్థులకు, పరీక్షా కేంద్రాల వద్ద భద్రతకు సంబంధించి పలు సూచనలు చేశారు.పరీక్షా పత్రాల మరియు జవాబు పత్రాల తరలింపులో ప్రత్యేక పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి పకడ్బందీగా నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

జూరాల స్థలంలో ఆక్రమణల తొలగింపు

- రోడ్డు విస్తరణ బాధితులకు ఇండ్ల స్థలాలు కేటాయించే అవకాశం
- ప్రధాన సమస్య తీరుతుందని పట్టణవాసుల హర్షం

నవతెలంగాణ-పెబ్బేరు

జూరాల కాలువ సమీపంలోని ప్రభుత్వ అక్వరీలాండ్‌లోని ఆక్రమణలను మున్సిపాలిటీ పాలకవర్గం తొలగించే ప్రక్రియ చేపట్టింది. ఏండ్ల కాలంగా ఆక్రమణకు గురైన జూరాల కాలువ సమీపంలోని భూముల్లో ఉన్న ఆక్రమణలను గత రెండు రోజులుగా మున్సిపల్ అధికారులు తొలగిస్తున్నారు. పురపాలక కేంద్రంలోని జూరాల ప్రధాన ఎడమ కాలువ నిర్మాణంలో భాగంగా అప్పట్లో బ్యాం కింగ్ మట్టి వేసిన స్థలాలు చాలామంది ఆక్రమించుకొని కొన్ని నిర్మాణాలు, మరికొందరు దొడ్లు ఏర్పాటు చేసుకున్నారు. ఏండ్లుగా పాలకులు వాటిని తొలగించలేకపోయారు. ప్రస్తుతం పెబ్బేరు నుండి వనపర్తి వెళ్లే రహదారి పట్టణం లో గత ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టింది. రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు స్థలాలు కోల్పోయిన వారికి, ఇండ్లు పూర్తిగా కోల్పోయిన వారికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పాక్షికంగా కోల్పోయిన వారికి పురపాలక పరిధిలో స్థలాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. ఏడాది క్రితమే 90 శాతం ఇండ్లను రోడ్డు విస్తరణలో తొలగించింది. మిగతా 10 శాతం మంది తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాకే తొలగిస్తామని అభ్యంతరం తెలపడంతో విస్తరణ పనులు ఆగిపోయాయి.ఏడాది కాలం విస్తరణ లబ్ధిదారులకు స్థలాలు కేటాయించలేకపోయారు. గత మూడు రోజులుగా పురపాలక కేంద్రంలో జూరాల ఆధీనంలో ఉన్న స్థలాల్లోని ఆక్రమణలను కలెక్టర్ ఆదేశాల మేరకు పురపాలకవర్గం తొలగిస్తున్నారు. కొందరు ఆక్రమణదారులు తొలగింపు ప్రక్రియకు అడ్డు తగిలినప్పటికీ పురపాలకవర్గం పోలీసులు సమక్షంలో తొలగింపు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. వనపర్తి రోడ్డు కెనాల్ దగ్గర నుంచి జర్నలిస్ట్ కాలనీ వరకు ఆక్రమణకు గురైన స్థలాలను తొలగించి రోడ్డు విస్త రణలో ఇండ్లు, స్థలాలు కోల్పోయిన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. రోడ్డు విస్తరణలో మిగిలిపోయిన ఇళ్లను కూడా తొలగించేందుకు సన్నద్ధమవుతుంది. రోడ్డు విస్తరణలో దాదాపు 90 కి పైగా ఇండ్లను తొలగించారు. అందులో దాదాపు 14 మంది లబ్ధిదారులు ఇటీవల ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి లబ్ధిదారులతో సమీక్ష సందర్భంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. మిగతా వారంతా స్థలాలు కావాలని కోరారు. ఏది ఏమైనా రోడ్డు విస్తరణ పనులు పూర్తయి లబ్ధిదారులకు స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తే పట్టణంలో ప్రధాన సమస్య పరిష్కారమైనట్లే నని పట్టణ ప్రజలు అంటున్నారు.



నాగర్‌కర్నూల్ సీపీఐ(ఎం) జిల్లా మహాసభల దృశ్యమాలిక











నవతెలంగాణ- అచ్చంపేట

నాగర్‌కర్నూల్ జిల్లా శనివారం అచ్చంపేటలో సీపీఐ(ఎం) 3వ మహాసభల బహిరంగ సభ లో సీపీఐ(ఎం) మహాసభలు నల్లమల ప్రాంతంలో ప్రారంభమైయ్యాయి. అటవీ ప్రాంతంలో అట్టహాసంగా జరిగాయి.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ నుండి పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలు జరుగుతున్నాయి. పనిచేసే రంగం ఏదైనా వారిని చైతన్యపరిచి సమస్యలపై పోరాటం చేయడమే ఎర్రజెండా. కష్టజీవుల కోసం ఉత్సాహంగా సాగుతున్నాయి. నేడు ప్రపంచమంతా కమ్యూనిజం సోషలిజం వైపు చూస్తున్నది.



మహబూబ్‌నగర్ జిల్లా యూటీఎఫ్ మహాసభల దృశ్యమాలిక









వాహనం ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలోని ఐజ రోడ్డులో శుక్రవారం గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని మహిళ(45) మృతి చెందినట్లు పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ తెలిపారు. మహిళ మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రిలోని మార్చురీలో వచ్చినట్టు తెలిపారు. మహిళకు సంబంధించిన వారు ఎవరైనా ఉంటే పట్టణ ఎస్ఐ ని సంప్రదించాలన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

రోడ్డుపై ఏరులై పారుతున్న మురుగునీరు.

- పట్టించుకోని గ్రామ కార్యదర్శి.
- పచ్చదనం పరిశుభ్రత నీ అడ్రస్ ఎక్కడ.
- మురుగు నీటి సమస్య పరిష్కరించేది ఎవరు



నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని గుండేడు గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గత 15 రోజుల నుండి మురుగు నీరు రోడ్డుపై ఏరులై పారుతున్నప్పటికీ పంచాయతీ కార్యదర్శి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నందున మురుగునీరు రోడ్డుపై అర కిలోమీటర్ దూరం ఏరులై పారుతుంటే బీటి రోడ్ దెబ్బతింటుందని స్థానికులు అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం శూన్యం బాలానగర్ నుండి నేరెళ్లపల్లి వైపు వెళ్లే మలుపు వద్ద అర్ధాంతంగా మురుగు కాలువ కట్టి వదిలేయడంతో పక్క ప్లాట్ వారు దానిని మూసివేయడంతో రోడ్డుపైన మురుగునీరు ఏరులై పారుతుంది బాటసారిలు అనేకమంది ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సర్పంచి ఉండుంటే తాత్కాలికంగా మరమ్మతులు చేసేవారు అధికారుల పాలనలో ఇలా ఉంది ఈ మురుగునీరును పట్టించుకునేది ఎవరు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- నీటిని విడుదల చేసిన నాయకులు..

నవతెలంగాణ - మదనాపురం

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు.దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం శంకరమ్మ పేటలోని సరళసాగర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువ నుండి రైతుల పంట పొలాలకు నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.రెండు పంటలకు నీరు అందించాలనే సంకల్పంతో ప్రాజెక్టును నీటితో నింపి పంట పొలాలకు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం సూచించిన విధంగా రైతు రుణమాఫీ,బోనస్,గిట్టుబాటు కల్పించి తోడ్పాటు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ ,మండల ప్రధాన కార్యదర్శి జగదీష్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట్ నారాయణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మనివర్ధన్ రెడ్డి,సాయిబాబా,ఆవుల రాఘవేంద్ర,చుక్క మహేష్,శ్రీధర్ రెడ్డి, నాగన్న యాదవ్, బషీర్, అక్కల మహదేవన్ గౌడ్,రవీందర్ రెడ్డి కృష్ణ, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

చెరుకు లారీ ఢీకొని వ్యక్తి మృతి

- కోమాలోకి ఒకరు..మరొకరికి గాయాలు
- తల్లడిల్లిన తాండా వాసులు...

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలం కొత్తపల్లి గ్రామ శివారులో చెరుకు లారీ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.మండలంలోని బౌసింగ్ తాండాకు చెందిన సోను నాయక్ తండ్రి సీతారాం నాయక్ 17 సంవత్సరాల యువకుడు,చైతన్య నాయక్ తండ్రి రేఖ్యానాయక్,బబ్లూ నాయక్ తండ్రి రవి నాయక్ ముగ్గురు యువకులు కలిసి ఆత్మకూర్ నుండి వెళ్తున్న చెరుకు లారీ కింద యువకులు వెళ్తున్న ద్విచక్ర వాహనం కింద పడటంతో సోను నాయక్ అక్కడికక్కడే మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు.చైతన్య నాయక్ కోమాలోకి వెళ్లగా బబ్లూ నాయక్ కి తీవ్ర గాయాలు అయినట్లు వెల్లడించారు. గాయాలు అయిన ఇద్దరినీ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారన్నారు.తీవ్ర విషాదం చోటు చేసుకోవడంతో బౌసింగ్ తాండా,పక్కల కర్వేన తాండలో ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు.